ప్రజాశక్తి

గురువారం 10 జూలై 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

సమ్మె సంపూర్ణం

కదం తొక్కిన కార్మిక వర్గం **భారీ ప్రదర్శనలు, బహిరంగ సభలు**

దేశవ్యాప్తంగా కార్మికవర్గం బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మె ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో విజయవంతమైంది. రైల్వే, బ్యాంకు, ఎల్‌ఐసి, వివిధ సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన వేలాది మంది కార్మికులు తమ విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. కార్మిక, కర్షక ఐక్యత వర్ధిల్లాలంటూ పెద్దపెట్టున నినదించారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయవాడలో వన్‌టౌన్ రథం సెంటర్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రదర్శించిన విచిత్ర వేషధారణ ఆకర్షణగా నిలిచింది. ప్రజలను ఆలోచింప చేసింది. అంబానీ, ఆదాని వంటి కార్పొరేట్ దోపిడీలకు లొంగిపోతూ కేంద్రంలోని బిజెపి-మోడీ, రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వం, గత వైసిపి పాలనలో స్మార్ట్‌మీటర్లు, సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ భారాలు మోపుతున్న వైనాన్ని విచిత్ర వేషాల ద్వారా తెలిపారు. వీటితోపాటు కార్మికుల్ని బానిసలుగా మారుస్తున్న లేబర్ కోడ్‌లు.రైతాంగాన్ని బానిసలుగా మారుస్తున్న వ్యవసాయ నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ కళారూపాలను ప్రదర్శించారు. అనంతరం లెనిన్ సెంటర్లో భారీ బహిరంగ సభ జరిగింది. అలాగే అన్ని మండల కేంద్రాలు, మున్సిపల్ కేంద్రాల్లోనూ ర్యాలీలు జరిగాయి. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 10.గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని ప్రదర్శనల్లో నినాదాలు చేశారు. కార్మిక, కర్షక ఐక్యత వర్ధిల్లాలంటూ పెద్దపెట్టున నినదించారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



మచిలీపట్నంలో జరిగిన ర్యాలీలో కార్మికవర్గ శ్రేణులు



విజయవాడలో జరిగిన భారీ ప్రదర్శన; లెనిన్ సెంటరులో జరిగిన బహిరంగ సభలో అభివాదం చేస్తున్న నేతలు

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

సాగర్‌కు జలకళ

శ్రీశైలం నుంచి పెరిగిన ప్రవాహం

ఖరీఫ్ వరిసాగుపై ఇంకా వీడని సందిగ్ధత

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జున సాగర్‌కు బుధవారం నీటి ప్రవాహం అనూహ్యంగా పెరిగింది. సాగర్ గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 590 అడుగులు కాగా, గత రెండు రోజుల్లో 10 అడుగుల నీటి మట్టం పెరిగింది. ప్రస్తుతం నీటి మట్టం 536.90 అడుగుల వద్ద కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి 1,17,868 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయానికి వచ్చి చేరుతోంది. సాగర్ గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 312 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 181.93 టిఎంసిలు ఉంది. ఇదే రీతిలో ఎగువ నుంచి ప్రవాహం కొనసాగితే 10 రోజుల్లో సాగర్ పూర్తిగా నిండే అవకాశం ఉంది. గత ఏడాది ఆగస్టు చివరిలో సాగర్ జలాశయం నిండి గేట్లు ఎత్తారు. ఈఏడాది జూలై మొదటివారంలోనే భారీ ప్రవాహం వస్తోంది. అలాగే పులిచింతలలో గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 45.77 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 18.04 టిఎంసిల నీరు ఉంది. పులిచింతలకు ఎగువ నుంచి ఇంకా నీటిని విడుదల చేయడం లేదు. అయితే సాగర్‌కు ఈ ఏడాది ముందుగానే నీటి ప్రవాహం వస్తున్నా జల వనరులు, వ్యవసాయ శాఖ అధికారులు సాగర్ ఆయకట్టులో ఖరీఫ్ వరికి అనుమతి ఇచ్చే విషయంలో ఇంతవరకు స్పష్టమైన ప్రకటన విడుదల చేయలేదు. దీంతో వరి సాగుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. సాగర్ నుంచి దిగువకు 4646 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఈ నీటిని ఎడమ కాల్వకు మళ్లిస్తున్నారు. గుంటూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాలకు ఇంత వరకు నీటిని విడుదల చేయలేదు. ఇప్పటి వరకు నీటిపారుదల అభివృద్ధి సలహా మండలి సమావేశం జరగలేదు. సాగర్ ప్రాజెక్టు కమిటీ, డిస్ట్రిబ్యూటరీ కమిటీల సమావేశం కూడా ఇంకా జరగలేదు. ప్రస్తుత ఖరీఫ్‌లో నీటి విడుదల, పంటల సాగుపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో అయోమయం నెలకొంది. గత ఏడాది మిర్చి సాగులో నష్టాలు రావడం వల్ల ఈ ఏడాది మిర్చికి బదులుగా పత్తి, వరి, మొక్కజొన్న, సోయాబిన్ తదితర పంటల వైపు రైతులు దృష్టి సారించే అవకాశం ఉంది.





పవిత్ర సంగమం వద్ద జలహారతి ఇస్తున్న మంత్రి నిమ్మల

రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిని గాడిలో పెడుతున్నాం

- మంత్రి నిమ్మల రామానాయుడు
- పవిత్ర సంగమం వద్ద గోదావరి జలాలకు హారతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వెంటిలేటర్ మీద ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయూలోకి తీసుకొచ్చి కోలుకునేలా చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం కింద పోలవరం కుడి కాలువ ద్వారా కృష్ణా నదిలోకి వచ్చిన గోదావరి జలాలకు ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి కార్యక్రమం చేపట్టారు. గోదావరి జలాలకు జలహారతి ఇచ్చి పసుపు, కుంకుమతోపాటు చీర, సారెలను సమర్పించారు. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, కలెక్టర్ లక్ష్మీ షా, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి జంపాల సీతారామయ్య, కొండపల్లి మునిసిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివద్ధి, సంక్షేమం అందిస్తూ మెరుగైన పాలన అందిస్తున్నారని చెప్పారు. గోదావరి నదిలో ప్రతి సంవత్సరం వథాగా సముద్రంలోకి కలిసి పోతున్న 3 వేల టీఎంసీల నీటిని పోలవరం ప్రాజెక్ట్ పూర్తయ్యేలోగా ఆ ఫలాలు కొంతమేర అయినా అందించాలనే ఆలోచనలో భాగంగానే నాడు చంద్రబాబు నాయుడు పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. అయితే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో పట్టిసీమ కాదు, ఇది ఒట్టి సీమ అని ఎద్దేవా చేశారని తెలిపారు. అలాంటి పట్టిసీమే ఇప్పుడు కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాల స్థిరీకరణకు ఉపయోగపడిందన్నారు. పట్టిసీమ నుండి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఉపయోగించుకోవడం ద్వారా కృష్ణా నది ఎగువన శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను (మిగతా 2లో)

రాఘవాపురం గ్రావెల్ క్వారీలో

అర్ధరాత్రి అక్రమ తవ్వకాలు

- క్వారీ కూలి వ్యక్తి మృతి
- మరో కార్మికుడికి గాయాలు
- క్వారీని మూసివేయాలి : సిపిఎం



రాఘవాపురం కొండ తవ్వకాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, కటారపు గోపాల్ తదితరులు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలం రాఘవపురం కొండపై మంగళవారం అర్థరాత్రి జరిగిన అక్రమ గ్రావెల్ తవ్వకాల్లో సంఘటన ప్రదేశంలోనే కార్మికుడు చనిపోయాడు. జగ్గయ్యపేట మండలం జయంతిపురం గ్రామానికి చెందిన దాసరి చిన వెంకటేశ్వర్లు (దాసు), మరో కార్మికుడు పొక్లెయిన్‌తో గ్రావెల్‌ను టిప్పర్ లోడ్ చేస్తుండగా, యాభై అడుగుల పైనుండి గ్రావెల్ పడిపోయింది. దీంతో పొక్లెయిన్, టిప్పర్ పూర్తిగా ధ్వంసమయ్యాయి. టిప్పర్ డ్రైవర్ దాసరి చిన వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే చనిపోయారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. పొక్లెయిన్ ఆపరేటర్ తీవ్రంగా గాయపడ్డారు. అయితే చనిపోయిన కార్మికుడిని గుట్టుచప్పుడు కాకుండా విజయవాడ తరలించడం చర్చనీయాంశంగా మారింది. గాయపడిన కార్మికుడు పేరు బయటకు తెలియకుండా ఉంచారు. సంఘటన జరిగినప్పుడు బండ రాళు పడిన లారీని తీసుకొచ్చి ఎన్ఎస్‌పి క్వార్టర్ లో దాచడం పట్ల విమర్శలు వ్యక్తమయ్యాయి. అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు (మిగతా 2లో)

ఎన్ని కేసులు పెట్టినా భయపడం

మాజీ మంత్రి అంబటి

ప్రజాశక్తి - విజయవాడ : వైసిపి శ్రేణులు, నాయకులపై టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా తాము వెనకడుగు వేసే ప్రసక్తే లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు తేల్చి చెప్పారు. తాము దేనికీ భయపడబోమని, ఇంకా కేసులు పెట్టుకోవాలని సవాలు విసిరారు. బుధవారం సెంట్రల్ నియోజక వర్గంలోని ఎస్. కన్వెన్షన్‌లో సెంట్రల్ నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అధ్యక్షతన వైసీపీ విస్తతస్థాయి సమావేశంతోపాటు బాబు ష్యూరిటీ –మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ విస్తత సమావేశంలో ముఖ్యఅతిధులుగా మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ మోదుగుల వేణు గోపాల రెడ్డి, వైసిపి నేత పూనూరు గౌతం రెడ్డి, డిప్యూటీ మేయర్ అవుతూ శ్రీ శైలజ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ –మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్‌ని ఆవిష్కరించారు. చంద్రబాబు సంవత్సరం పరిపాలనపై మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శనాస్త్రాలు సంధించారు. చంద్రబాబు సంవత్సర పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలంలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారనీ, ఇచ్చిన మాటను నిలబెట్టుకంటే సుపరిపాలన అవుతుందని, కానీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక పోతే సుపరిపాలన ఎలా అవుతుందని అంబటి రాంబాబు ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కలిసి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అన్నారనీ, కానీ అది బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ అని విమర్శించారు. బాబు అంటేనే మోసమని, చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్ని చెప్పారో అవన్నీ మోసమన్నారు. జగన్ పెట్టిన అమ్మవడిని చంద్రబాబు తల్లికి వందనం అని పెట్టి సంవత్సరం కాలం గడుస్తున్నా కేవలం రూ.13 వేల ఇచ్చి కోత కోశారని ఎద్దేవాచేశారు. సంవత్సరం కాలంలో చంద్రబాబు ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదన్నారు.

పారిశుధ్య నిర్వహణలో లోపాలు లేకుండా చర్యలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. బుధవారం ఆయన ఎంజి రోడ్, కేజీ గుప్తా కాలనీ, పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్, గాయత్రి నగర్, తిక్కిల్ రోడ్, బెంజ్ సర్కిల్ నేషనల్ హైవే, సర్వీస్ రోడ్, బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్, కనకదుర్గ వారధి ఫ్లైఓవర్ ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల కష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

బిఎల్‌ఒల శిక్షణ విజయవంతం

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నూతన ఓటర్ల జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర కీలకమైనదిగా భావించి ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల ప్రకారం బూత్ లెవెల్ అధికారులకు (బిఎల్ఒలు) శిక్షణ ఇచ్చారు. విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజక వర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర సూచనల మేరకు అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహసీల్దార్, విజయవాడ సెంట్రల్ మండల్ ఎం వెంకట రామయ్య బుధవారం మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

తల్లికి వందనంలో అంతా గోప్యతే !

నేడు రెండో విడత నగదు జమ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో ప్రవేశ పెట్టిన తల్లికి వందనం పథకంపై కృష్ణాజిల్లా అధికారులు గోప్యత పాటిస్తున్నారు. ఈ పథకం ప్రవేశపెట్టి సుమారు నెల రోజులవుతున్నా ఇప్పటికీ జిల్లాలో ఎంతమంది విద్యార్థులకు ఈ పథకం వర్తించిందో అధికారులు చెప్పలేకపోతున్నారు. అధికారుల వద్ద కనీస సమాచారం కూడా లేకుండా పోతోంది. జిల్లాలో ఎంత మంది విద్యార్థులున్నారు? వీరిలో ఎంత మందికి తల్లికి వందనం పథకం అమలవుతోంది, ఎంత మంది అర్హత కోల్పోయారు వంటి వాటిపై స్పష్టత ఇవ్వడంలో అధికారులు మీనమీషాలు లెక్కిస్తున్నారు. జిల్లా విద్యాశాఖాధికారులను అడిగితే తమకు సంబంధం లేదంటున్నారు. అంతా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారానే జరుగుతోందని బదులిస్తున్నారు. వారి వద్దకు వెళితే తమకు సబంధంలేదని అంటున్నారు. ఇలా ఒకరిపై ఒకరు అధికారులు చెప్పుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ కూడా ఈ పథకం వివరాలను వెల్లడించలేదు. జిల్లాలో తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాలో ప్రభుత్వం గత నెల 13న రూ.13 వేల చొప్పున నగదు జమ చేసింది. అయితే చాలా మందికి అన్ని అర్హతలు ఉన్నా పథకానికి నోచకపోవడంతో షాక్‌కు గురయ్యారు. రూ.10 వేలు వేతనం పొందుతున్న కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, అంగన్వాడీ, ఆశా తదితర చిరుద్యోగుల కుటుంబాలకు చెందిన తల్లులను కూడా అనర్హులుగా పేర్కొన్నారు. కరెంట్ వినియోగం 300 యూనిట్లు దాటిన కుటుంబాలకూ పథకాన్ని వర్తింపజేయలేదు. రెండున్నర ఎకరాల సాగు భూమి ఉన్నా, నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉన్నా, ఆదాయపు పన్ను చెల్లించే కుటుంబాలకూ పథకం వర్తింపజేయలేదు. సాంకేతిక కారణాలతో కొంతమంది అర్హులు సైతం అనర్హులుగా తిరస్కరణకు గురయ్యారు. దీంతో పెద్దఎత్తున అభ్యంతరాలు రావడంతో ప్రభుత్వం తప్పుల సవరణకు అవకాశం కల్పించింది. సవరణలు అనంతరం మరికొంత మందికి గురువారం రెండో విడతలో నగదు జమ చేయనున్నారు.

తప్పుల సవరణకు మొత్తం 2,400 వినతులు

తప్పుల సవరణకు మొత్తం 2,400 వినతులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఉద్యోగం లేక పోయినా ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదైన వారు 700 మంది, ఆదాయ పన్ను చెల్లించపోయినా చెల్లిస్తున్నట్లు నమోదైన 500 మంది, భూమి లేకపోయినా ఎక్కువ సాగు భూమి ఉన్నట్లు నమోదైన వారు 600 మంది, నాలుగు చక్రాల వాహనాలు లేక పోయినా ఉన్నట్లు నమోదైన వారు 400, మంది పట్టణ ప్రాంతాల్లో నివాస గహం లేక పోయినా ఎక్కువ విస్తీర్ణంలో ఉన్నట్లు నమోదైన వారు ,ఇలా రక రకాల తప్పుల వల్ల పథకం వర్తించని వారు సవరణలకు అర్జీలు దాఖలు చేసినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకానికి అర్హులై ఉండి పలురకాల కారణాలతో నగదు జమ కాని వారికి పున:పరిశీలన తర్వాత గురువారం నగదు జమ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అలాగే కొత్త విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థుల తల్లులకూ డబ్బులను అందించనుంది. అలాలే టెన్త్ ఉత్తీర్ణత పొంది ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరిన వారి ఖాతాల్లో కూడా డబ్బులు చేయనుంది.

మోడల్ ఫ్లవర్ మార్కెట్‌కు ప్రతిపాదనలు

●పిపిపి పద్ధతిలో నిర్మాణం●కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ వెల్లడి



ప్రజాశక్తి - విజయవాడ : హోల్ సేల్ రిటైల్ పూల వ్యాపారులు, వినియోగదారులకు అమోద యోగ్యంగా మోడల్ ఫ్లవర్ మార్కెట్‌ను నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని, నిబంధనలకు లోబడి హోల్ సేల్ పూల మార్కెట్ వర్తక సంక్షేమ సంఘమే మార్కెట్ నిర్మాణం చేసుకుని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. హోల్ సేల్ పూల మార్కెట్ వర్తక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూల మార్కెట్ నిర్మాణంపై మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మార్కెటింగ్, ఉద్యాన, నగరపాలక సంస్థ, పూల వర్తక సంఘం ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జి.ఎస్ రాజు రోడ్డులోని రైతు బజారుకు సంబంధించిన 80 సెంట్ల స్థలంలో హోల్ సేల్ పూల మార్కెట్‌ను నిర్మించాలనే ఆలోచన చేయడం జరిగిందన్నారు. 2023లో ఏర్పాటు చేసిన జి.ఎస్ రాజు రోడ్డులోని రైతు బజారుకు కేధారేశ్వర పేట రైతు బజారు సమీపంలో ఉండుట వలన వినియోగదారులు జి.ఎస్.రాజు రోడ్డు రైతు బజారుకు వచ్చేందుకు ఆసక్తి చూపటం లేదన్నారు. కేవలం 10 నుంచి 15 స్టాల్స్ మాత్రమే రైతులు వ్యాపారం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పరిస్థితులలో సంబంధిత రైతు బజార్‌ను తొలగించి అదే ప్రదేశం హోల్ సేల్ పూల మార్కెట్‌ను నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం విజయవాడ నగర పాలక సంస్థ సమీపంలో గల హోల్ సేల్ పూల మార్కెట్ రైల్వే స్థలంలో ఉన్నందున ఆ స్థలాన్ని అప్పగించాలని రైల్వే అధికారులు కోరిన నేపథ్యంలో పూల రైతులు, రిటైల్ వర్తకులు, వినియోగదారులకు ఇబ్బంది లేకుండా పూల మార్కెట్‌ను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాకు చెందిన పూల తోటల రైతులు, చుట్టు పక్కల పూల రైతులకు అందుబాటులో ఉండేలా జి.ఎస్. రాజు రోడ్డు రైతు బజార్ స్థలంలో మోడల్ ఫ్లవర్ మార్కెట్‌ను ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించనున్నామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మోడల్ ఫ్లవర్ మార్కెట్ నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును హోల్ సేల్ పూల మార్కెట్ వర్తకు సంక్షేమ సంఘమే చెల్లించాల్సి ఉంటుందని, సంఘ సభ్యులకు మాత్రమే షాపులను కేటాయించాలని, 10 శాతం షాపులు ప్రభుత్వ నిర్వహణకు అప్పగించాల్సి ఉంటుందన్నారు. స్థలం అద్దె ప్రాతిపదికన కేటాయిస్తామని ప్రతి మూడు సంవత్సరాలకు 10 శాతం అద్దె పెంపు ఉంటుందన్నారు. వినియోగదారులతో పాటు నగరానికి విచ్చేసే సందర్శకులు పర్యాటకులను ఆకర్షించే రీతిలో మోడల్ ఫ్లవర్ మార్కెట్‌ను నిర్మించాల్సి ఉంటుందన్నారు. హోల్ సేల్ పూల వర్తకుల సంఘ ప్రతినిధులు, అధికారులు రాజమండ్రి సమీపంలోని కడియం పూల మార్కెట్‌ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన మౌళిక వసతులను పరిశీలిస్తామన్నారు. ఈసమావేశంలో మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ .బి. రాజాబాబు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె. బాలాజీ కుమార్, నగరపాలక సంస్థ ఎస్టేట్ అధికారి ఎ. శ్రీధర్ హోల్ సేల్ పూల మార్కెట్ వర్తక యాజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సైయద్ రఫీ ఉప అధ్యక్షులు జి. అశోక్ కుమార్ కార్యదర్శి పి.ఎస్.డి. ప్రకాష్, సంయుక్త కార్యదర్శి ఎ. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

అర్ధరాత్రి అక్రమ తవ్వకాలు

జరపడం వెనుక అధికారపార్టీ నాయకులు ప్రమేయం వుందని ఆరోపణలు వస్తున్నాయి. రాఘవాపురం కొండ పూర్తిగా నామరూపాలు లేకుండా రూపురేఖలు కోల్పోయింది. సుమారు పది యకరాలు వరకు రాఘవాపురం కొండ పూర్తిగా అక్రమ తవ్వకాలు వల్ల ధ్వంసమైంది.

రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి : సిపిఎం, సిఐటియు డిమాండ్

గ్రావెల్ అక్రమ త్రవ్వకాల వల్ల చనిపోయిన టిప్పర్ డ్రైవర్ దాసరి చిన వెంకటేశ్వర్లు(దాసు) కుటుంబానికి రూ.50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి కట్టారపు గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నందిగామ తహశీల్దారు కార్యాలయం వద్ద గ్రావెల్ తవ్వకాల వల్ల చనిపోయిన కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో వైసీపీ నాయకులు అక్రమంగా కొండ తవ్వేస్తున్నారని అర్ధరాత్రులు కొండ దగ్గర నిద్ర చేసిన టిడిపి నాయకులు ఇప్పుడు అదే కొండను అక్రమంగా తవ్వి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. ఎన్టీఆర్ జిల్లాలో పలుచోట్ల ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అనధికారికంగా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తున్నారని, వీటిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తవ్వకాలను వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. గ్రావెల్ అక్రమ త్రవ్వకాల్లో చనిపోయిన వ్యక్తి, గాయపడిన వ్యక్తి కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చేయాలని కోరారు. గాయపడిన వ్యక్తి వైద్య ఖర్చులు భరించాలని, చనిపోయిన వ్యక్తి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పక్కన సాగు చేసుకుంటున్న రైతుల పొలాల్లో కూడా చెప్పకుండా దారి వేయటం, గ్రావెల్ తరలించడం చేస్తున్నారని, అదేమని అడిగితే కేసులు బనాయిస్తున్నారని రైతులు వాపోయారు. అనంతరం నందిగామ డిప్యూటీ తహశీల్దారు పసుపులేటి వెంకటేశ్వర్లుకు నేతలు వినతిపత్రం అందజేశారు. ముందుగా రాఘవాపురం గ్రామంలో రాఘవాపురం కొండపై అక్రమంగా తవ్వకాలు జరిగిన ప్రదేశాన్ని నాయకులు పరిశీలించారు. పొక్లెయినర్, టిప్పర్ ధ్వంసం అవటాన్ని పరిశీలించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు సోమేశ్వరరావు ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గోపీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నాం

రాయలసీమకు ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. గతేడాది రాయలసీమలో ఏ రిజర్వాయర్‌లో చూసినా 90 నుండి 95 శాతం నీటి సామర్థ్యంతో నీటిని నిల్వ చేయగలిగామని తెలిపారు. పట్టిసీమ ద్వారా 2014 –19లో 263 టీఎంసీ ల గోదావరి జలాలు కష్ణా నదిలోకి తరలింపు జరిగిందన్నారు.. ఇది శ్రీశైలం రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం కంటే కూడా ఎక్కువని అన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు 428 టీఎంసీల నీటిని తరలించామన్నారు. ఇది నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం కంటే ఎక్కువని వివరించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో నదులు అనుసంధానం చేసిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు.

పిల్లలకు రుచికరమైన ఆహారం అందించాలి : కలెక్టర్



పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలంలోని రేమల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులు తింటున్న ఆహారాన్ని రుచి చూసి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఏం చదువుకుంటున్నావు, స్కూల్లో చదువు బాగా చెబుతున్నారా, భవిష్యత్తులో ఏమవుతావు, ప్రతిరోజు భోజనం బాగుంటుందా అని ఆరా తీస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఆయన పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ముందుగా జిల్లా కలెక్టర్, మాక్సిమస్ ఏఆర్సీ లిమిటెడ్ వారి సౌజన్యంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన ఆర్వో ప్లాంట్, కంప్యూటర్ ల్యాబ్, భోజనశాలను ప్రారంభించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు సహదయంతో ముందుకు వచ్చిన మాక్సిమస్ ఏఆర్సీ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి దేవినేని నన్హా రామ్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన ప్రధానోపాధ్యాయుల చాంబర్లో ఉపాధ్యాయులతో సమా వేశమై గురువారం పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై ఆరా తీశారు.

కోకో పంటను పరిశీలన : మండలంలోని రేమల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సమీపంలో బెజవాడ ఏడుకొండలు అనే రైతు 14 ఎకరాల్లో సాగు చేస్తున్న కోకో పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పంట సాగుకు అయ్యే ఖర్చు, వచ్చే దిగుబడి, సమస్యలు తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. మొక్క నాటిన రోజు నుంచి మూడు సంవత్సరాల తర్వాత పంట చేతికొస్తుందని, సాధారణ చాక్లెట్లతో పాటు యాంటీ డయాబెటిక్ చాక్లెట్ల తయారీ కంపెనీలకు అమ్ముతున్నట్లు రైతు కలెక్టర్ కు వివరించాడు. గుడివాడ డివిజన్ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, తహసిల్దార్ మురళి కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లూథర్ పాల్, ఉద్యాన శాఖ అధికారిని జె జ్యోతి పాల్గొన్నారు.

అనుమతి లేని లేఅవుట్లలో స్థలాలు కొనొద్దు : తహశీల్దార్

ప్రజాశక్తి-ఉయ్యూరు : అనుమతులు లేని లేఅవుట్లలో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసి అవస్థలు పడవద్దని మండల తహసీల్దార్ ఎం. సురేశ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సొంతి ఇంటి కల నెరవేర్చుకునేందుకు తక్కువధరలో లభ్యమవుతుందన్న ఉద్దేశంతో అక్రమంగా అనుమతి లేకుండా వేసిన లేఅవుట్లలో ఇండ్ల స్థలాలు కొను గోలు చేస్తున్నారన్నారు. అనుమతి లేకుండా వేసిన లే అవుట్లలో ఇంటి స్థలం కొంటే అ ందులో ఇల్లునిర్మించుకునేందుకు ఇంటి ప్లాను మంజూరు కాదని, బ్యాంకుల నుండి రుణం లభించదన్నారు. నాన్ లేఅవుట్లో ఇంటి స్థలము రెగ్యులర్ చేయించుకోవాల ంటే ఫెనాలిటీతో ప్రభుత్వానికి ఫీజు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఇంటి స్థలము కొ నుగోలు చేసేముందు సీఆర్డీఏ అప్రూవల్ ప్లాన్ ఉందో లేదో తప్పనిసరిగా తెలుసుకుని ఆలే అవుట్ నంబరు ఆన్లైన్లో చెక్చేసుకుని తరువాతే కొనుగోలు చేయాలన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : గుంటల్లో దోమలు చేరకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వీరంకి లాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల అన్నారు. బుధవారం మండలంలోని లంకపల్లి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత అందరూ తప్పక పాటించాలని అన్నారు. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కష్ణమోహన్, ఏఎన్ఎం విన్నకోట వసంత, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

కరుణ్ కుమార్‌కు నివాళి

ప్రజాశక్తి - పామర్రు : అంకితభావంతో పనిచేసిన వారు చిరస్థాయిగా నిలిచిపోతార ని మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు అన్నారు. మండల పరిధి గొల్వేపల్లిలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ గత నెల 25వ తారీఖున గుండెపోటుతో మరణించిన శీలం కరుణ్ కుమార్ సంతాప సభ పామర్రు సాయి నగర్‌లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడారు. మాజీ ఎంపీపీ దేవరపల్లి రామకోటేశ్వరావు, ఎమ్మెల్యే సోదరుడు చైతన్య, జిల్లా టిడిపి కార్యదర్శిచాట్ల పెద్ద రమేష్, కొక్కిలిగడ్డ శ్రీధర్,మద్దాలి రాజశేఖర్,అప్పికట్ల కాలేజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీల పనులు వేగంగా నిర్వహించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గంలో చేపట్టిన డ్రైనేజీ పను లు వేగంగా సమర్థవంతంగా చేయాలని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ సూచించారు. బుధవారం అవనిగడ్డలోని తన కార్యాలయంలో డ్రైనేజీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. లింగన్నకోడు కిక్కిస తొలగింపు, గుండేరు పూడికతీత పనులు జరుగుతున్న తీరు అధికారులు వివరించారు. కష్ణాపురం నరసింహపురం కిక్కిసలిగింపు పనులకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. ఎస్ డి ఎం ఎస్ ఓ అండ్ ఎం పనుల ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో డ్రైనేజీ శాఖ ఈ ఈ కిరణ్ బాబు డి ఈ ఈ జె బాబు నాయక్ ఏఈఈలు పాల్గొన్నారు

బల్లిపర్రు వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి - పామర్రు : కృష్ణా జిల్లా ఎస్పీఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు ఇటీవల నేషనల్ హైవే 65 మీద పామర్రు పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో ఉన్న బ్లాక్ స్పాట్ ప్రదేశమైన బల్లిపర్రు గ్రామం వద్ద ప్రమాదాలను నివారించేందుకు ప్లాస్టిక్ డ్రమ్ములను పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశారు.గుడివాడ డి.ఎస్.పి.ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.శుభకర్ పర్యవేక్షణలో ఈ ఏర్పాటు జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా డ్రమ్స్ ఏర్పాటు చేసి గ్రామస్తులు, ఇతర



ప్రయాణికులు రోడ్డు దాటేటప్పుడు మరియు హైవే మీద వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచికలో తెలియపరిచామని ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు.

తెలియజేయాలని కోరారు. ప్రయాణికులు 99 59 225 446 నెంబరుకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు.

ఆడపా బాబ్జికి ఘన నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడుతూ తప్పును తప్పుగా మాట్లాడే అడపా వెంకటరమణ(బాబ్జీ) లాంటి మంచి వ్యక్తులు రాజకీయాల్లో అరుదుగా ఉంటారని వైసిపి నాయకులు అన్నారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని వైసిపి కార్యాలయంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి 57వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చే వ్యక్తులలో బాబ్జీ ఒకరన్నారు నందివాడ ఎంపిపి పెయ్యల ఆదాం, యువజన విభాగపు అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, వైసీపీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎం.వి నారాయణరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా, పట్టణ అధ్యక్షులు మట్టా జాన్‌విక్టర్ పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్ తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు నాలుగు కోట్ల నలభై లక్షల రూపాయలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయ కులు, లబ్ధిదారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ బస్ డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సూచనలు సలహాలు ఫోను ద్వారా

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పామర్రు : మానవసేవే ప్రధాన లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని పామర్రు మానవత సేవ సంస్థ అధ్యక్షులు యన్. త్రివిక్రమరావు అన్నారు.పామర్రు కొరముక్కు వాని పురం దళిత కాలనీ లోని కంచర్ల ప్రసన్న కుమార్ కుమారుడు బాలాదిత్య (1సం) వైద్య చికిత్స నిమిత్తం 6వేల రూపాయలను స్థానిక మానవత కార్యాలయం లో అందచేశారు. ఈ కార్యక్రమంలో మానవత రిజియన్ చైర్మన్ పిఎంఎస్. ప్రసాద్, పామర్రు చైర్మన్ సీతాల ప్రసాద్, డైరెక్టర్ లు కేశన రవీంద్ర బాబు, మండపాక సుబ్బారావు పాల్గొన్నారు.

ఉయ్యూరు ఎఎంసి చైర్మన్‌గా కొండా ప్రవీణ్



ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవ ర్గాన్ని ప్రభుత్వం ప్రకటిం చింది. పెన మలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గౌరవ అధ్యక్షుడు, గండిగుంట ఆనంద పురంకు చెం దిన కొండా ప్రవీణ్ చైర్మన్, జరుగు ఆదినారాయణ వైస్ చైర్మన్ గా నియమితులు కాగా సభ్యులుగా బాణావతు రాఘవేంద్రరావు, భీమడోలు జయరాజు, దోనేపూడి శివాజీ, దూసర సముద్రవేణి, గిరిడి వెంకటేశ్వరరావు, గొరిపర్తి లక్ష్మీదేవి, గుత్తికంటి సౌజన్య, మ ర్రెడ్డి సుజాత, షేక్ జలీల్, తాడిపర్తి కుమారి, కూనపరెడ్డి తేజస్వి, పామర్తి శ్రీనివాస రావు నియమితులయ్యారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



ప్రజాశక్తి - పామర్రు : మండల పరిధి కురుమద్దాలిలో మంగళవారం జరిగిన లారీ ప్రమాదంలో విద్యార్థి జోయారత్న (15) మృతిచెందాడు. ఉదయం 8గంటల సమయంలో కలపాల జేమ్స్ తన మోటార్ సైకిల్ పై కుమారుడు జోయారత్నను, మరో ఇద్దరు విద్యార్థులైన కలపాల అభినయ్, కలపాల గీతీష్ లను పామర్రులోని ఆసిసి స్కూల్ కి తీసుకొని వస్తుండగా కురుమద్దాలి రాణి ఆక్వా కంపెనీ లోని వేబ్రిడ్జి నుండి లారీ రివర్స్ లో రోడ్డు మీదకు అజాగ్రత్తగా వచ్చి మోటార్ సైకిల్ కి తగలడంతో బండి మీద వున్న వారు కింద పడిపోయారు. ఈ ఘటనలో కలపాల జోయ రత్న అక్కడే మతి చెందగా, మిగిలిన వారికి దెబ్బలు తగిలాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఉయ్యూరు లోని ఆస్పత్రి కి తరలించి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పామర్రు ఎస్సైవి. రాజేంద్రప్రసాద్ తెలిపారు.

పారిపోయిన విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

ప్రజాశక్తి-గన్నవరం : కాలేజీ హాస్టల్ నుంచి పారిపోయిన విద్యార్థి ఆచూకీని వీరవల్లి పోలీసులు బుధవారం కనిపెట్టారు. ఎస్సై శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. పొట్టిపాడు గ్రామానికి చెందిన పామర్తి వెంకటేశ్వరరావు కుమారుడు జస్వంత్ కనిపించడం లేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జస్వంత్ నూజివీడు లో ఉన్న వాగ్దేవి కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతూ హాస్టల్లో ఉండడం ఇష్టం లేక కాలేజ్ బస్సులో మంగళవారం సాయంత్రం బండారుగూడెంలో దిగి ఎటో వెళ్లిపోయాడు. ఇంటికి రాకపోవడంతో తన కుమారుడు కనిపించట్లేదని తండ్రి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసులు రంగంలోకి దిగి రెండు గంటల వ్యవధిలో మిస్సింగ్ వి ద్యార్థిని హనుమాన్‌జంక్షన్ బస్టాండ్‌లో బస్సు ఎక్కి వెళ్ళిపోవ టా నికి ప్రయత్నిస్తుండగా పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించారు.

11 మంది జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : పేకాట శిబిరంపై దాడి చేసి 11 మందిని అరెస్టు చేసినట్లు పమిడిముక్కల సీఐ వై. చిట్టిబాబు తెలి పారు. బుధవారం పేకాట శిబిరం గురించి అందిన సమాచారం ప్రకారం తోట్లవల్లూరు పోలీసు సిబ్బందితో కలిసి రైడ్ చేసినట్లు తెలిపారు. పాములలంక -వల్లూరు పాలెం కష్ణానది పాయ మధ్యలో చెరకు తోటలలో పేకాట ఆడుతున్న వారిని 11 మందిని పట్టుకున్నట్లు తెలిపారు. వారివద్ద నుంచి తొమ్మిదిసెల్ ఫోన్లు, ఆరు బైక్లు, రూ. 47840 స్వాధీనం చేసుకున్నట్లు, కేసు నమోదుచేసి కోర్టుకు పంపిస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలకు షోకాజ్ నోటీసులు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో 2019 నుండి గత 6 సంవత్సరాలుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని రిజిస్టర్ చేయబడిన గుర్తింపు లేని రాజకీయ పార్టీల కు భారత్ ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసులను జారీ చేసిందని కృష్ణ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ షోకాజ్ నోటీసులో ఆ రాజకీయ పార్టీల అధ్యక్షులు గాని, కార్యదర్శి గాని ఈనెల 16 వ తేదీలోగా ప్రధాన ఎన్నికల అధికారికి అన్ని రకాల ఆధార పత్రాలతో రాత పూర్వకంగా ఒక వివరణ లేఖ అందజేయాల్సి ఉంటుందన్నారు. అంతేకాకుండా ప్రధాన ఎన్నికల అధికారి, 5వ బ్లాకు, ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి, గుంటూరు జిల్లా వారి ఎదుట ఈనెల 21వ తేదీన వ్యక్తిగతంగా హాజరుకావాలని సూచించారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి చల్లపల్లి : టిడిపి నేత తాడికొండ వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా స్థానిక నిమ్మల తోటలోని సీయోను వద్ధాశ్రమంలో తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా)ఫ్రెండ్ సర్కిల్, జనసైనికుల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం వద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మోర్లశివ, తాడేపల్లి ఉప సర్పంచ్ కొడాలి లక్ష్మణ్, వేములపల్లి టీడీపీ నేత పాటిబండ్ల నరేష్, ఘంటసాల నాగు తదితరులు పాల్గొన్నారు.



గంపలగూడెంలో...



చందర్లపాడులో...



స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విజయవాడలో వినూత్న రీతిలో ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులు



నందిగామలో...



ఎ.కొండూరులో...



జి.కొండూరులో...



ఇబ్రహీంపట్నంలో...



విజయవాడ రూరల్ నున్నలో...



జగ్గయ్యపేటలో...



కంచికచర్లలో...



మైలవరంలో...

సమ్మె సంపూర్ణం

- కదం తొక్కిన కార్మిక వర్గం
- వేలాది మందితో ప్రదర్శన
- ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ఎన్‌టిఆర్ జిల్లాలో కార్మికులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కార్మికులు ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయాల వద్దకు వెళ్లి వినతిపత్రాలు అందజేశారు. రైల్వే, బ్యాంకు, ఎల్ఐసి, వివిధ సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన వేలాది మంది కార్మికులు తమ విధులను బహిష్కరించి సమ్మెను సంపూర్ణం చేశారు.

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్ర రాజకీయ రాజధాని విజయవాడలో బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా వన్‌టౌన్ రథం సెంటర్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. లోబ్రిడ్జి, ఏలూరు రోడ్డు మీదుగా లెనిన్ సెంటర్‌కు ప్రదర్శనగా చేరుకున్నారు. ప్రదర్శనలో నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 10.గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని నినాదాలు చేశారు. కార్మిక, కర్షక ఐక్యత వర్థిల్లాలంటూ పెద్దపెట్టున నినదించారు. అనంతరం లెనిన్ సెంటర్లో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభకు ఎఐటియుసి నగర కార్యదర్శి మూలి సాంబశివరావు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కె.దుర్గారావు అధ్యక్షత వహించారు. వివిధ కేంద్ర కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు మాట్లాడారు. పేద ప్రజానీకాన్ని కూడగట్టుకొని సంఘటిత పోరాటాలు చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. సభలో వివిధ సంఘాల నాయకులు వడ్డే శోభనాధేశ్వరరావు, రావులపల్లి రవీంద్రనాథ్, ఎ.వి.నాగేశ్వరరావు, పి ప్రసాద్, కె.సుధీర్, జాస్తి కిషోర్ బాబు, ఎం.రామకష్ణ, ఉదయ్ కిరణ్, మరీదు ప్రసాద్ బాబు, పూనూరి గౌతంరెడ్డి, ఆర్.అజయ్‌కుమార్, త్రినాథ్, ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఒ.శాంతి, వై కేశవరావు, ఎం.వెంకటరెడ్డి, ఎ.వెంకటేశ్వరరావు, దోనెపూడి కాశీనాథ్ తదితరులు ప్రసంగించారు. ప్రదర్శనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మద్దతు పలికారు. అన్ని రంగాల కార్మిక సంఘాల అనుబంధ యూనియన్లు, రైతు, కూలీ, కౌలు రైతు, ముఠా, ఆటో, బిల్డింగ్, హాకర్స్, షాపు, హోటల్, ఆశ, అంగన్వాడీ, బ్యాంక్, ఇన్సూరెన్స్, రైల్వే, స్కీమ్ వర్క్స్ పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వన్‌టౌన్, మార్కెట్ సెంటర్, రైల్వే లోబిడ్జ, బస్టాండ్, ఏలూరు రోడ్, లెనిన్ సెంటర్లో ట్రాఫిక్ అంతరాయం జరిగింది. పోలీసులు ట్రాఫిక్‌ని పక్కకు మళ్ళించారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నంలో కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డివి కృష్ణ, మండల కార్యదర్శి యం మహేష్, కోలా రమేష్, బాబు నాయక్, వెంకటేశ్వరరావు, పెండ్యాల వెంకటేశ్వరరావు, విఠల్‌రావు పాల్గొన్నారు. గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు గేటు వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ, బ్రాంచ్ కార్యదర్శి గద్దా సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్షుడు పామర్తి శివ నాగేశ్వరరావు, వర్కింగ్ చైర్మన్ దాసరి డేవిడ్ రాజు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** అమర్ భవన్ నుంచి పెట్రోల్ బంక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు, వరలక్ష్మి, తిరుపతమ్మ , లలిత కుమారి, సిఐటియు మండల అధ్యక్షులు కె.పరమేశ్వరరావు, ఎం.మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు. **వత్సవాయి:** వత్సవాయిలో జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండేపూడి చంద్రశేఖర్, కార్యదర్శి తమ్మినేని రాంబాబు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, సిఐటియు మండల కార్యదర్శి బి.రాము పాల్గొన్నారు. **కంచికచర్ల:** కంచికచర్ల మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక చెవిటికల్లు సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ మానసకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.సోమేశ్వరరావు, పి.పుల్లమ్మ, బి.భూషణం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం:** స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్, ధరణికోట శ్రీను, మండల అధ్యక్ష కార్యదర్శులు మధు శ్రీనివాస్, సురేష్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వి వెంకటరెడ్డి, ఆర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **చందర్లపాడు:** స్థానిక అలివేలమ్మ తల్లి గుడి సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు, ఈదర కమల తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.కమల, ఎస్.నాగమణి, షేక్ గౌస్ మియా, దంతాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కంభంపాడు బ్రాంచ్ పరిధిలోని ఏడు సహకార సంఘాల సిబ్బంది, బ్యాంకు సిబ్బంది సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.చంద్రశేఖర్ ఆజాద్, మల్లాది ఏసోబు, వేముల నరసింహారావు పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో జెట్టి వెంకటేశ్వరావు, ఆళ్ల అమ్మిరెడ్డి, పానెం ఆనందరావు పాల్గొన్నారు. **గంపలగూడెం:** గంపలగూడెం, ఊటుకూరులలో సమ్మె విజయవంతం అయ్యింది. తోటమూల నుండి గాంధీ సెంటర్ వరకు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జానపాటి వెంకటేశ్వరరావు, మద్దిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. **తిరువూరు:** మధిర రోడ్డు మెయిన్ రోడ్డు మీదగా బస్టాండ్ వైపుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐలు నాయకులు మేకల నాగేంద్రప్రసాద్, సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వర్లు, ఆకుల రవి, పంతంగి శ్రీనివాసరావు, మోటూరి చింతయ్య, ఎస్.నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. **విస్సన్నపేట:** విస్సన్నపేట బస్టాండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ నుండి బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.నాగరాజు, ఆకుల శ్రీనివాసరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ మున్సిపల్ కార్యాలయం నుండి కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.గోపాల్, చుండూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ ఆఫీసు వద్ద నుండి గాంధీ సెంటర్ వరకు జర్నలిస్టులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటనారాయణ, వి.రవి శేఖర్, ఎం.శ్రీనివాసరావు, షేక్ మీరా, సురేష్, సుభాని తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు:** జుజ్జూరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట కళ్యాణ్, లాల్ అహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు **జి.కొండూరు:** పంచాయతీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సుప్రజ, సునీత, విజయలక్ష్మి, సుంకర ప్రసాద్ పాల్గొన్నారు. **విజయవాడ అర్బన్:** ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో విజయవాడ గవర్నర్‌పేటలోని ఎల్ఐసి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగుల సంఘం మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి చిలకలపూడి కళాధర్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్ కుమార్, పి.కృష్ణ, ఎం.ఎన్.పాత్రుడు, ఎన్.గోపాలకృష్ణ, ప్రసాద్, సలీం పాల్గొన్నారు. **విజయవాడ రూరల్:** విజయవాడ రూరల్ మండలం నున్నలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. పి. నైనవరం, పాతపాడు పంచాయతీల సిబ్బంది నున్న కార్మికులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ అధ్యక్షుడు జీవీ రంగారెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. భవన నిర్మాణరంగం కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి అప్పారావు, నున్న అధ్యక్షుడు ఏ.శివయ్య, కె.శ్రీనివాసరెడ్డి, గుంటక చిన వెంకటరెడ్డి, మాతంగి ఆంజనేయులు పాల్గొన్నారు.



వత్సవాయిలో...



రెడ్డిగూడెంలో...



తిరువూరులో...



విస్సన్నపేటలో...



గన్నవరంలో...

సార్వత్రిక సమ్మె విజయవంతం

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కృష్ణాజిల్లాలో విజయవంతమైంది. ప్రజాసంఘాల నాయకులు, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు సమ్మెలో పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. పలుచోట్ల మానవహారాలు, ర్యాలీలు నిర్వహించారు.

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : కార్మిక వర్గ ప్రయోజనాలను హరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు తక్షణమే విరమించుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మచిలీపట్నం బస్టాండ్ సెంటర్ నుంచి కోనేరు సెంటర్ వరకు వందలాది కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి మాదాల మాట్లాడుతూ 130 సంవత్సరాల కిందట పోరాడి సాధించు కున్నా 8 గంటల పని విధానానికి నేటి ప్రభుత్వాలు గండి కొడుతూ కార్మికుల చేత పది నుంచి 12 గంటల పని చేయించుకునే విధంగా జీవోలు తీసుకురావడం దుర్మార్గ మన్నారు. కార్మికుల జవసత్వాలు కొల్లగొట్టి పెట్టుబడి వర్గాలను మరింత సంపన్నులను చేయడమే ఈ ప్రభుత్వాల లక్ష్యంగా కనిపిస్తోంది అన్నారు.కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అన్ని వర్గాల కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటీయూ నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, మండల కార్యదర్శి చిరువోలు జయరావు, అంగన్వాడీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంగత రమాదేవి తదితరులు పాల్గొన్నారు. అలాగే సమ్మెలో స్థానిక గొడుగు పేట బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఉద్యోగ సంఘాల నాయకులు ధర్నా చేసి నిరసన తెలియజేశారు. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎండి యూనస్, ఏ ధర్మపురి, ఏ లక్ష్మి ప్రసాద్, మాటూరి రామ్మోహన్రావు ఆనంద బీ, ఎస్ రంగనాథ్ పాల్గొన్నారు.

అలాగే దేశవ్యాప్త సమ్మెలో ఎల్ఐసి ఉద్యోగులు నినాదాలతో హోరెత్తించారు. మచిలీపట్నం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద సిబ్బంది సమ్మె కార్యక్రమంలో ఎల్ఐసి సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణం విడనాడాలని డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగ యూనియన్ నాయకులు సలాం, వాణి, ఎల్. రాజ శేఖర్, ఏ, శ్రీనివాస రావు, వై. స్వామినాథ్,ఎస్. వి. రత్నా రావు, బి హెచ్ మాధుర్ పాల్గొన్నారు. సమ్మెకు సంగీభావంగా మచిలీపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. పోతరాజు, వామపక్ష ఉద్యమ నాయకులు కొడాలి శర్మ రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు ఎస్. ధనుంజయరావు పాల్గొన్నారు. అలాగే బందరులో జరిగిన సమ్మెకు ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. **ప్రజాశక్తి-గన్నవరం :** సమ్మెలో గన్నవరంలో ముఠా, భవన నిర్మాణ, పంచాయతీ కార్మికులు, ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, బ్యాంక్ ఉద్యోగులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గన్నవరంలో కార్మిక, కర్షక ప్రదర్శన జరిగింది. ప్రదర్శన చింతపల్లి పాపారావు భవనం నుంచి ప్రారంభమై, హైవే మీదుగా వేంకటేశ్వరా థియేటర్ వరకూ.. అక్కణ్ణుంచి సెంటర్ లోని స్థానిక గాంధీ బొమ్మ సెంటరు కూ చేరుకుంది. అక్కడ కార్మిక కర్షకులను ఉద్దేశించి.. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దదాల సుబ్బారావు మాట్లాడారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కళ్ళ వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, వంట ఏజెన్సీ జిల్లా కార్యదర్శి గండికోట సమ్మక్క, రైతుసంఘం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు, భవన నిర్మాణ రంగ జిల్లా అధ్యక్షులు పాలడుగు శ్రీమన్నారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) :** బాపులపాడు మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ సంఘాలు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన అనంతరం సభ జరిగింది. ఈ సభకు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్ అధ్యక్షత వహించారు. ఈ ప్రదర్శనకు హాజరైన జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు వై. నరసింహారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల మండల కో కన్వీనర్ రాజనాల సురేష్,, కన్వీనర్ నల్లి ఆంజనే యులు, అంగన్వాడి సంఘం నాయకులు సుంకర రమాదేవి, ఆశా వర్కర్స్ నాయకురాలు పరంజ్యోతి, , గుడ్ సెట్ ముఠా నాయకులు షేక్ ఖాదర్ వలీ, మోజెస్, సిమెంటు ముఠా నుండి రాము, పార్సల్ అండ్ బజార్ ముఠా నాయకులు పెద్దిరాజు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** కార్మికులకు న్యాయమైన కనీస వేతనం అమలు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, రాష్ట్ర నాయకులు ఎం.హరిబాబు అన్నారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఉయ్యూరు పట్టణం లోని సెంటర్లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మకాన్ని వ్యతిరేకించాలని, రైతులకు కనీస మద్దతు ధరల చట్టం అమలు చేయాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు బి. రాజేష్, బి. కీర్తి, ఇస్మాయిల్, నెమ్మాది గోపాల్, పడాల లక్ష్మణరావు అన్నే సుబ్బారావు రత్నం భాస్కరరావు పాల్గొన్నారు. అలాగే దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించి, డిమాండ్లు ఆమోదించాల ని కోరుతూ ఏపీ పీఏసీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవ సాయ సహకారల సంఘాల ఉద్యోగులు బుధవారం సమ్మెలో పాల్గొని కేడీసీసీ బ్యాంకు ఉయ్యూరు బ్రాంచి ఎదుట కొద్దిసేపు ధర్నాచేసి నిరసన తెలిపారు. అసోసియేషన్ పెన మలూరు నియోజకవర్గ నాయకుడు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి:** చల్లిపల్లిలో స్థానిక బస్టాండ్ నుండి ప్రధాన కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఆటో యూనియన్ నాయకుడురావుల దావీదు, సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరీముల్లా, రైతు సంఘం జిల్లా నాయకులు యద్దనపూడి మధు, రైతు కూలీ సంఘం నాయకులు ఈపూరి రాంబాబు, జన్ను జగన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మేడేపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి బండారు కోటేశ్వరరావు పాల్గొన్నారు . **ప్రజాశక్తి మోపిదేవి :** సమ్మెలో భాగంగా మోపిదేవి కెడిసిసి బ్యాంకు ఎదుట బంద్ కు సంఘీభావం తెలిపి నిరసన వ్యక్తం చేశారు.మోపిదేవిలో నిర్వహించిన ప్రదర్శనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు, మండల కార్యదర్శి చిరివెళ్ల రాజ శేఖర్ పర్యవేక్షణలో ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు వివో ఏ కార్యకర్తలు, ఏపీ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడులో భారీ ప్రదర్శన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ కంకిపాడు మండల కార్యదర్శి నరేష్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జిల్లా అధ్యక్షురాలు జి కుమారి, అంగన్వాడి కంకిపాడు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు వై నళిని కుమారి, రైతు సంఘం జిల్లా కమిటీ మెంబర్ శ్రీహరి, కంకిపాడు మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వి శివశంకర్ పాల్గొన్నారు.అలాగే పోరంకి సెంటర్ నుండి తాడిగడప సెంటర్ వరకు వందలాదిమంది మున్సిపల్ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు భారీ ప్రదర్శన చేశారు. సిఐటియు పెనమలూరు మండల కన్వీనర్ వై లక్ష్మీప్రసన్న, సిఐటియు రాష్ట్ర నాయకులు క్రాంతి, ఆశా వర్కర్స్ యూనియన్ రాణి, సరస్వతి, అంగన్వాడీ యూనియన్ నాయకులు రేవతి, విజయలక్ష్మి, కాళేశ్వరి, మున్సిపల్ యూనియన్ నాయకులు సరళ, వెంకటరెడ్డి, సిఐటియు పెనమలూరు మండల నాయకులు షేక్ ఖాసిం ,మస్తాన్ వలి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరులో ర్యాలీ ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. శ్రామిక మహిళ కష్ణా జిల్లా కన్వీనర్ ధనశ్రీ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అమ్మాజీ, విజయలక్ష్మి, వెంకటేశ్వరమ్మ ,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు చందన లక్ష్మి, ఇందిరా పాల్గొన్నారు. **ప్రజాశక్తి -నందివాడ :** నందివాడ ఎమ్మార్వో కార్యాలయం నుంచి బ్యాంక్ సెంటర్ వరకు సిఐటియు ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించి, మానవహారం నిర్వహించారు. నందివాడ సిఐటియు ఇన్చార్జ్ పి.రజిని, అంగన్వాడి వర్కర్స్ నాయకులు సుగుణ ,కుమారి, ఆశ వర్కర్స్ నాయకులు నిర్మల ,మధ్యాహ్న భోజనం పథకం నాయకులు ధనశ్రీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** స్థానిక మానికొండ సూర్యవతి శ్రామిక భవనం నుండి కెనరా బ్యాంకు, అంబేద్కర్ సెంటర్, పోలీస్ స్టేషన్ నుండి మెయిన్ సెంటర్ వరకు వందలాది మంది వివిధ సంఘాల కార్యకర్తలు సిఐటియు జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి వి లక్ష్మణస్వామి, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎం సత్యవతి, సిపిఎం మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి మాగంటి సాంబశివరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిల్లి రాజారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -నందివాడ :** డిమాండ్ల సాధన కోసం కార్మిక సంఘాల వేదిక ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన భారత్ బంద్‌లో రుద్రపాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు. రుద్రపాక బ్రాంచ్ ఆర్గనైజర్ చిట్టూరి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏవై ఆంజనేయులు, ఏపీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కె. రంగారావు, రాంబాబు, విజయలక్ష్మి, చెన్నకేశవరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి సచివాలయం దగ్గర తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. రైతు సంఘం మండల కార్యదర్శి లంక దాసుల అజయ్ ఘోష్, సిఐటియు కృష్ణాజిల్లా సెక్రటేరియట్ సభ్యులు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్ రమాదేవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్రశేఖర కృష్ణ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉంగుటూరు :** మండల కేంద్రమైన ఉంగుటూరు కేడీసీసీ బ్రాంచ్ ముందు నిరసన తెలియజేశారు. అనంతరం సమస్య లతో కూడిన వినతిపత్రం ఉంగుటూరు బ్రాంచి మేనేజర్‌కు అందజేశారు. పిఎసిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి సిహెచ్ వెంకట శివ పూర్ణ ప్రసాద్, యూనియన్ నాయకులు ఇ.వి.రవీంద్ర బాబు, ఉంగుటూరు, ఎలుకపాడు, వెల్దిపాడు గ్రామాల పిఎసిఎస్ ల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.**ప్రజాశక్తి - పామర్రు :** పామర్రు సిఐటియు కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు, నిరసన ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఓ గంగాధర్, అంగన్వాడీ ప్రాజెక్ట్ నాయకురాలు కే. ఉమారాణి అంగన వాడి, ఆశ, మిడ్ డే మీల్స్, గ్రామపంచాయతీ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తదితర రంగాలకు కార్మికులు పాల్గొనగా కార్యక్రమానికి కార్మిక నాయకులు పద్మజ, నాగ సావిత్రి, భూలక్ష్మి, ఇంటి రాజు, శివ నాగు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి రాజీవ్ సెంటర్లో ధర్నా చేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి య సం శ్రీనివాసరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అన్నపరెడ్డి నాగమణి, ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వై రమాదేవి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** తోట్లవల్లూరులో బుధవారం సమ్మె విజయవంతమైంది. అంగన్వాడి, ఆశ, సుధీర్ టింబర్ డిపో కార్మికులు, రిక్షా, ఆటో, తాపీ, మధ్యాహ్న భోజన కార్మి కులు సమ్మెలో విలువగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఖమ్మం కొండలు, జుజ్జువరపు యోసేపు,దేవిద్రాజు, అంబటి శ్రీనివాసరావు,స్వరూప రాణి,సువర్ణ లత, శివ కష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మె సక్సెస్ అయ్యింది. పట్టణంలో వాణిజ్య, ప్రభుత్వ కార్యాలయాలు మూత పడ్డాయి. ఈ సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు పూర్తి మద్దతును తెలిపారు. కొత్త మున్సిపల్ కార్యాలయం దగ్గర నుంచి ర్యాలీగా ఆర్డివో కార్యాలయం వద్దకు చేరుకొని నిరసన తలెఇపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, సిఐటియు పట్టణ కార్యదర్శి సిహెచ్ శివనా గమల్లేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రేపాని కొండ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం, అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ వాణి, టి గీత, రమాదేవి, నిర్మల జ్యోతి, త్రివేణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మండలంలోని వీరంకిలాకులు వద్ద జరిగిన సమ్మెలో ఆశాలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు శివ నాగేంద్ర, ఆశా వర్కర్ల సంఘం నాయకురాలు కోమలి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కోకిల, వేణు వెంకటేశ్వరరావు, రవీంద్ర పాల్గొ న్నారు. **ప్రజాశక్తి కోడూరు :** కోడూరు వంతెన సెంటర్ నుంచి ప్రధాన సెంటర్ వరకు అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పారిశుధ్య కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. కాంటాక్ట్, ఔట్సోర్సింగ్, టెండరు కార్మికులను పర్మినెంట్ చేయాలని నినాదాలు చేశారు. సీఐటీయూ నాయకులు పోలాబత్తిన మోహన్ రావు, మత్స్య కార్మిక సంఘం నాయకులు కోపనాతి తాతయ్య, మోహనకష్ణ, రైతు సంఘ నాయకులు ఆవుల బసవయ్య, రేపల్లె యోగ ప్రకాష్, విక్టోరియా, ఆశ వర్కర్లు నాయకులు బి కరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో...



మచిలీపట్నంలో...



గుడ్లవల్లేరులో...



అవనిగడ్డలో...



హనుమాన్‌జంక్షన్‌లో...



నందివాడ మండలంలో...



ఉయ్యూరులో...

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: నగరపాలక సంస్థ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు ఆర్థికంగా తోడ్పాటు ఇవ్వాలని ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం భవానీపురంలోని ఆకుల రాజేశ్వరరావు రోడ్డు లో ఉన్న శ్రీ కనమర్లపూడి సుబ్బారావు నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ ఫౌండేషన్ వారు అందజేసిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు, స్కూల్ హెడ్ మిస్ట్రెస్ హెచ్.అనసూర్య పాల్గొన్నారు.

పంటల బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: ఖరీఫ్ సీజన్ కు పంటల బీమా ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరావు రైతులకు తెలిపారు. పత్తి పంటకు ఎకరాకు రూ.1900ను ఈ నెల 17వ తేదీ అదే విధంగా వరికి ఎకరాకు రూ.850లను ఆగస్టు 15లోగా చెల్లించాలని తెలిపారు. సొంత భూమి కలిగిన వారు సిసిఆర్సి కార్డు పొందిన రైతులు పాస్ పుస్తకం ఆధార్ కార్డ్ జిరాక్స్ తో సమీపంలోని సచివాలయం మీసేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలి అని మరింత సమాచారం కోసం దగ్గరలోని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని గణపవరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని గణపవరం విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్ రామమోహన్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అన్నదాతా సుఖీభవ జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-జగ్గాయ్యపేట: మండలంలోని బలుసుపాడు మరియు బుదవాడ గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకానికి సంబంధించి అర్హులైన రైతుల జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో రైతు సేవ కేంద్రాలలో అర్హులైన రైతుల జాబితాను ఉంచడం జరుగుతుందని, అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని అన్నారు. అలానే ఎవరైనా పేర్లు అర్హులైన జాబితాలో లేకపోతే సంబంధిత రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి అర్జీ పెట్టుకోవాలని తెలిపారు. రైతులు 9552300009 మన మిత్ర నెంబర్ కి ఫోన్ చేసి అన్నదాత సుఖీభవ గురించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, ఆర్ఎస్‌కె సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

నేడు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ ఈ నెల 10న తమ తాజా ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేయడానికి సిద్ధమైందని సంస్థ ప్రతినిధి కె.రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సామ్‌సంగ్ దాని సంస్కృతి, సృజనాత్మకత, సహకారానికి ప్రసిద్ధి చెందిన ప్రదేశంలో గెలాక్సీ పోర్ట్‌ఫోలియోకు తాజా, గొప్ప జోడింపులను చేసి తీసుకువచ్చారని అన్నారు. ఇప్పుడు ఏడవ తరంలో ఉన్న తమ రాబోయే ఫోల్డబుల్‌లు అన్నింటికంటే సన్ననివి, తేలికైనవి, అత్యంత మన్నికైనవిగా ఉంటాయని తెలిపారు.

విజయవాడలో రాత్రి గస్తీ ముమ్మరం

ప్రజాశక్తి-విజయవాడ: మంగళ, బుధవారం రాత్రి సమయంలో ఎన్.టి.ఆర్.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని ముఖ్య ప్రదేశాలలో పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఆయా పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు వారి సిబ్బందితో కలిసి రాత్రి గస్తీ నిర్వహిస్తూ వాహన తనిఖీలను చేయడం, అనుమానిత వాహనధారులకు డ్రంక్ డ్రైవ్ తనిఖీలు చేయడం జరిగింది. ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందిస్తూ మేము ఉన్నామన్న భరోసా కలిగి ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవనం సాగించాలనే ముఖ్య ఉద్దేశంతో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజూ ముమ్మర గస్తీ నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలపాలపై అడ్డుకట్ట వేసేవిధంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నెంబర్ లేని వాహనాలు, మద్యం, గంజాయి, ఇతర మత్తుపదార్ధాల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘాలో భాగంగా ముఖ్య ప్రదేశాలలో లా అండ్ ఆర్డర్ అధికారులు, సిబ్బంది ముమ్మరంగా వాహన తనిఖీలను నిర్వహించారు.

కలెక్టర్ లక్ష్మీశకు గవర్నర్ ప్రశంస



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఎక్కడ విధులు నిర్వర్తించినా, ఏ హోదాలో ఉన్నా జనం నాడి పట్టి వారి బాగోగుల కోసం పరితపించే వ్యక్తిగా ఐఏఎస్ అధికారి డా. జి.లక్ష్మీశకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా, జిల్లా రెడ్‌క్రాస్ శాఖ అధ్యక్షులుగా సేవలందిస్తున్న ఆయనకు తాజాగా మరో పురస్కారం లభించింది. రెడ్‌క్రాస్‌కు నిధుల సమీకరణ, సభ్యత్వ నమోదులో విశేష ప్రతిభ కనబరచడమే కాకుండా.. సామాజిక సేవలో చేసిన కషికి గుర్తింపుగా గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ బుధవారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన వార్షిక సమావేశంలో అవార్డు అందుకున్నారు. ఇదే స్ఫూర్తితో రెడ్‌క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గవర్నర్ నుంచి అవార్డు స్వీకరించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని.. ఈ విజయం స్ఫూర్తితో రెడ్‌క్రాస్ ద్వారా సామాజిక సేవలో జిల్లాకు మరింత గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తానని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి ఏకే ఫరీదా, ఛైర్మన్ వైడీ రామారావు, వైస్ ఛైర్మన్ పి.జగన్‌మోహన్‌రావు, ట్రెజరర్ పి.రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణలంక హైవేపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , హైవే ఆథారిటీ, రవాణా శాఖ అధికారులతో కలిసి రోడ్ల మీద బ్యారికెట్లను ఏర్పాటు చేయడం, రేడియం స్టిక్కర్స్ లను అంటించడం, స్పీడ్ బ్రేకర్లను మొదలైన పలు రకాలైన నివారణ చర్యలు చేపట్టడం జరిగింది. నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు



ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏ.డి.సి.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో స్టేట్ హైవే ఆథారిటీ అధికారులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాల మురళి కష్ణ, వారి సిబ్బంది తో కలిసి బుధవారం కష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యం గారి హోటల్ సెంటర్ సమీపంలో హైవే రోడ్డు పై స్పీడ్ బ్రేకర్లను, ట్రాన్స్వర్ బార్ మార్కింగ్ లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడేది ఒకరే అయినా నష్ట పోయేది మాత్రం ఒక కుటుంబమని, ఇంటిలో ఒకరిని కోల్పోయిన పరిస్థితి ఏ ఒక్కరికి రాకూడదన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పోలీసులు నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరిని సురక్షితంగా ఉంచాలన్నదే తమ విధిగా భావిస్తున్నామన్నారు. ప్రమాదకరంగా ఉన్న ఈ మలుపులో హైవేపై రెండు వైపులా స్పీడ్ బ్రేకర్లు, ట్రాన్స్వర్స్ బార్ మార్కింగ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

ఘర్షణ నేపథ్యంలో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-ఎ.కొండూరు: స్థల విషయమై ఇరువర్గాల వారు ఘర్షణపడి కొట్టుకోగా, కుదరవల్లి కనకదుర్గ (70) షాక్‌కు గురై బిపి డౌన్ అయ్యి మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఎ. కొండూరు మండలంలోని పాత కొండూరు గ్రామ పరిధిలో 80 సెంట్ల స్థలం కలదు. ఈ స్థల విషయమై పాత కొండూరు గ్రామానికి చెందిన యలమంచిలి పాండురంగారావు, కృష్ణారావు పాలెం గ్రామానికి చెందిన నాగభూషణం భార్య దమయంతి కు, కంభంపాడు గ్రామానికి చెందిన కుదరవల్లి అమర్నాథ్ కు మధ్య గత కొన్ని సంవత్సరాలుగా గొడవ జరుగుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం పాత కొండూరు చెరువు కట్టపై ఒకరినొకరు ఘర్షణ పడి కొట్టుకున్నారని పోలీసులు తెలిపారు. ఈ ఘర్షణలో అమర్నాథ్‌కు, పాండురంగారావుకు తీవ్ర గాయాలై రక్తస్రావం అవ్వడంతో ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. అమర్నాథ్ తీవ్ర గాయాలైనట్లు తెలుసుకున్న తల్లి కుదరవల్లి కనకదుర్గ షాక్ కు గురై పల్స్ రేట్ పడిపోవడంతో ఆమెను హుటాహుటిన ఎ.కొండూరు పీహెచ్‌సికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ చల్లా కృష్ణ తెలిపారు. ఈ సంఘటనలో ఇరు వర్గాల వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

టిడిఎస్ పేరుతో అక్రమ వసూళ్లు!

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయి మండల విద్యాశాఖ కార్యాలయంలో టిడియస్ పేరుతో అక్రమంగా ఉపాధ్యాయుల నుండి నగదు వసూలు చేస్తున్నట్లు పలు విమర్శలు వస్తున్నాయి. ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఈఓ-1 ఉద్యోగి మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతాల కోసం ప్రతినెలా బిల్లులు చేస్తుంటారు. ఏ ఉపాధ్యాయునికి ట్యాక్స్ పడుతుందో వారు ఆదాయ పన్ను చూపించాల్సి ఉంటుంది. ఆ బిల్లును ఆదాయ పన్ను శాఖ వారికి చెల్లించడం కోసం చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా మినహాయింపు చేసిన మొత్తమును పంపించడానికి ఉపాధ్యాయుల దగ్గర నుంచి మామూళ్లు వసూలు చేస్తున్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ ఫోన్ నెంబర్‌కు ప్రతి ఉపాధ్యాయుడు 200 రూపాయలను ఫోన్ పే చేయాలని ఎంఈఓ-1 ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. గత సంవత్సరం కొందరు విద్యాశాఖ అధికారులు టీడీఎస్ పేరుతో డబ్బులు వసూలు చేయడంపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎంక్వైరీ కమిటీ వేసి భవిష్యత్తులో ఇలా చేయమని హామీ తీసుకుని వారిని వదిలివేశారు. మరలా ఈ ఆర్థిక సంవత్సరంలో వత్సవాయి మండలంలో ఇలా చేయటం సరైనది కాదు ఉపాధ్యాయులు అంటున్నారు. మండల వ్యాప్తంగా ఆయా ఉపాధ్యాయుల నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసినట్లు సమాచారం. దీనిపై పైఅధికారులు సమగ్ర విచారణ జరపాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం : తాతయ్య

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని తక్షణమే తొలగించేలా ముందుకు వెళుతున్నామని ఇది మంచి ప్రభుత్వం అనిపించేలా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హామీ ఇచ్చారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల హక్కులను కాలరాశారు. జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగింది. జగన్ నియంత్రత్వంతో రాష్ట్రం అభివద్ధిలో అధోగతి పాలయ్యింది. అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతూనే పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్



సిలిండర్ లతో మహిళలు వంటింటి కష్టాలు తొలగిపోయాయి. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుతో వద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, ఎన్డీఏ కూటమి నాయకులు, మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: హైకోర్టు న్యాయమూర్తి కె.శ్రీనివాసరెడ్డిపై అసభ్యకరమైన, అమానుష సోషల్ మీడియా అపహాస్య చర్యలను ఖండిస్తూ, లేబర్ చట్టాలను నిరసిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బద్దుల వెంకటరామయ్య, ధనుంజయ, కాంతారావు, నరసరాజు, దాసరి నాగేశ్వరావు, నరసింహారెడ్డి, కె శ్రీనివాసరావు, ఎం ఆంజనేయులు, అంకమ్మరాజు, పూల నాగరాజు, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: నిమ్రా ఫార్మసీ కళాశాలలోని నాలుగో సంవత్సరం చదువుతున్న బీఫార్మసీ విద్యార్థులు కేతనకొండ దగ్గరలో ఉన్న అమ్మానాన్న ఓల్డ్ ఏజ్ హోమ్‌కు నిత్యావసర సరుకులు అందించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం జనార్దన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ కష్ణ మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మంత్రి నిమ్మలకు స్వాగతం

ప్రజాశక్తి-విస్సన్నపేట: విసన్నపేట మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా తాతకుంట్ల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నరసాపురం గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన సూర్యదేవర లక్ష్మీ నరసింహాలయంలో సీనియర్ నాయకులు గొట్టేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుట్టయ్య) ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకొని సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాదంతో చర్మానికి రక్ష

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: బాదంతో కూడిన పదార్ధాలు తీసుకోవడం వలన చర్మ సమస్యలు రాకుండా రక్షించుకోవచ్చు అని ప్రముఖ పోషకాహార నిపుణులు డాక్టర్ ఓ.రమేష్ అన్నారు. నగరంలోని ఓ హోటల్లో బుధవారం చర్మ సంరక్షణ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చర్మ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంతో పాటు ఉత్తమంగా కనిపించడానికి, అనుభూతి చెందడానికి బాదం వంటి ఆహార పదార్థాలు సహాయపడతాయన్నారు. బాదం 15 ముఖ్యమైన పోషకాల శక్తి కేంద్రమని అన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కొనసాగించాలి

ప్రజాశక్తి - గుడివాడ : కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ మహాసభ గుడివాడలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో 22 మండలాల నుండి 110 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడివాడ పాత మున్సిపల్ ఆఫీసు వద్ద నుండి ఏలూరు రోడ్డు వెంకటేశ్వర రెస్టారెంట్, నెహ్రూచౌక్, మార్కెట్ సెంటర్, శరత్ థియేటర్ మీదుగా ప్రతినిధుల సభ హాలు వరకు 200 మందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్ జండా ఆవిష్కరించి మహాసభకు అధ్యక్షత వహించారు. ఈ మహాసభ జేమ్స్ విల్సన్, గాంధీ, మౌలాలికు ఘనంగా నివాళు లర్పించారు. ఈ మహాసభలో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వి నరసింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్ళం వెంకటేశ్వరరావు, మాదాల వెంకటేశ్వరావు, యూనియన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసింహారావు, అప్పారావులు పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ బోర్డు కొనసాగించాలని, పెండింగ్ క్లైములు కార్మికులు ఇవ్వాలని, కూటమిప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు కొనసాగిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు. అనంతరం కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కె. వి గోపాలరావు, కోశాధికారి పెదబాబుతోపాటు 15 మందితో జిల్లా ఆఫీస్ బేరర్సుని, 25 మండలాల కార్యదర్శులుతో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిఐటియు గుడివాడ కార్యదర్శి చంద్రగిరి శివ నాగమల్లేశ్వరరావు, గుడివాడ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రేపాని కొండ, పాల్గొన్నారు.



మహాసభ జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు : జిల్లాలోని నలుమూలల నుంచి సంఘాలుగా ఉన్న కార్మికులు, నాయకులు పాల్గొని కష్ణా జిల్లా 3వ జిల్లా మహాసభ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా కార్యదర్శి కేవీ గోపాలరావు ధన్యవాదాలు తెలిపారు.



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.1.11 కోట్లు

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాలు చేపట్టారు. 14 రోజుల కాల వ్యవధికిగాను నగదు రూపంలో ఒక కోటి 11 లక్షల 75, 901 రూపాయలు వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు పేర్కొన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కష్ణా జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎన్.వి సాంబశివరావు, మచిలీపట్నం దేవాదాయ శాఖ తనిఖీ అధికారి కె. శ్రీనివాసరావ పర్యవేక్షణలో హుండీలను తెరచి లెక్కింపు చేపట్టారు. వెండి రూపంలో 2 కెజీల 550 గ్రాములు, బంగారం రూపంలో 41 గ్రాముల 020 మిల్లీగ్రాములు, 159 అమెరికన్ డాలర్స్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి స్టేట్ బ్యాంక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి : వైసిపి

ప్రజాశక్తి-కంకిపాడు : వచ్చే ఎన్నికల్లో వైసిపి ఘన విజయం సాధిస్తుందని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. గురువారం కంకిపాడు లో జరిగిన పెనమ లూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇచ్చిన హామీలు అమలు చేయని కూటమి ప్రభుత్వానికి వచ్చేఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెబుతారన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి, పార్లమెంటరీ పరిశీలకులు జట్టి గురునాథం ,జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారికలు, కంకిపాడు వైసిపి అధ్యక్షురాలు శ్రీహరి రాణి పాల్గొన్నారు.

పంచాయతీల సుస్థిరాభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో 2030 నాటికి పంచాయతీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి పంచాయతీ పురోగ అభివద్ధి సూచిక(2.0) 2025-26 వ సంవత్సరానికి సంబంధించిన ఒకరోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ లకు సంబంధించిన ప్రశ్నావళి తయారు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం మరియాదేవి సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి తుంగల సుమతీదేవి, పంచాయతీ రాజ్ ఏఈలు సిహెచ్ బ్రహ్మానందం బాబు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ బి జగత్, ఏపీవో రవి ,ఎంఈఓ ఏ పిచ్చయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉంగుటూరు : క్షేత్రస్థాయి అధికారులు గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై అవగాహన పెంపొందించుకోవాలని ఎంపీడీవో ఇ.సత్య కుమార్ అన్నారు. బుధవారం ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని స్త్రీ శక్తి భవనం సమావేశ మందిరంలో ఆర్జిఎస్ఎ కార్యాచరణలో భాగంగా 2023-24 గ్రామ పంచాయతీల అభివద్ధి పురోగతి సూచించుటకై గ్రామ పంచాయతీ అడ్వాన్సుమెంట్ ఇండెక్స్ పైమండల స్థాయిలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని నందివాడ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అడ్వాన్స్ ఇండెక్స్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. మల్లేశ్వరి, మండలంలోని మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ డిప్యూటి మండల పరిషత్ అభివద్ధి అధికారి యం.అమీర్ బాషా పాల్గొన్నారు.



అవనిగడ్డలో కరపత్రాలు అందిస్తున్న నాయకులు

ఏడాది పాలనపై కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : పేదల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని టిడిపి నేత బొబ్బా గోవర్ధన్ అన్నారు. బుధవారం అవనిగడ్డ శివారు సీతా లంక గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోవర్ధన్ ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివద్ధి సంక్షేమం గురించి వివరించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండే రాఘవ, పర్చూరి దుర్గాప్రసాద్, కంచర్ల ఆనంద్ పాల్గొన్నారు. ప్రజాశక్తి - గుడివాడ : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాక పెద్ద ఎత్తున అభివద్ధి కార్యక్రమాలు చేస్తోందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం పట్టణంలోని 26,27 వార్డుల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు పిన్నమనేని బాబ్జీ, లింగం ప్రసాద్, తెలుగు యువత, తెలుగు మహిళ, పార్టీ అను బంధం విభాగాల నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉంగుటూరు : తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమల్లో భాగంగా వచ్చే నెల 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఉంగుటూరు మండలం పెద్ద ఆవుటపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ జోసెఫ్ తంబి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.టీడీపీ గ్రామ ప్రెసిడెంట్ మున్న రామ కష్ణ, సినియర్ నాయకులు కొండేటి వెంకటేశ్వరావు, బూత్ ఇన్ ఛార్జ్ రెబ్బ తంబీ, గ్రామ వైస్ ప్రెసిడెంట్ మరీదు ఉష రాణి పాల్గొన్నారు.

అవనిగడ్డ ఆర్‌టిసి డిపో సందర్శన

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణాజిల్లా ప్రజా రవాణా అధికారి(డి పి టి ఓ) కె వెంకటేశ్వర్లు అవనిగడ్డ ఆర్టీసీ డిపోను గురువారం సందర్శించారు. డిపోలోని అన్ని విభాగాల రూములను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. బస్టాండ్‌లో మరుగుదొడ్లు, కార్గో సెక్షన్ మహిళ సిబ్బంది విశ్రాంతి గదిని, తాగునీటి సౌకర్యాన్ని ఇతర విభాగాల రూములను పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు. బస్టాండ్ నందు ప్రయాణికులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. బస్టాండ్ లో ఫ్యాన్లు తాగునీరు సౌకర్యం మొదలైన అంశాలు అన్నిటినీ పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని కోరారు. డిపో మేనేజర్ హనుమంతరావు, అసిస్టెంట్ మేనేజర్ సిహెచ్ శ్రీలక్ష్మి, అసిస్టెంట్ ఇంజనీర్ దివ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు : కలెక్టర్

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : ప్రకృతి వ్యవసాయం విధానంతో అధిక లాభాలు పొందవచ్చని, ఆ దిశగా రైతులందరూ ఆలోచన చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలకు సమీపంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న పొలాలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎకరం పొలం కౌలుకు తీసుకుని ప్రకృతి వ్యవసాయం విధానంలో వరిని సాగు చేస్తున్న గ్రామానికి చెందిన చలం ప్రసాద్ అనే రైతుతో మాట్లాడారు. సాగుకు అయ్యే ఖర్చు, దిగుబడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. గుడివాడ డివిజన్ ఆర్డిఓ జి బాలసుబ్రహ్మణ్యం, ఏపీ ప్రకృతి వ్యవసాయ డిపిఎం పార్థసారథి, ఉద్యాన శాఖ జిల్లా అధికారి జె జ్యోతి, తహసిల్దార్ మురళీ కిషోర్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రెండో అన్నవరంగా పేరుగాంచిన స్థానిక సంత రోడ్డులోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి ఆలయ పునర్నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. ఈదా అంజయ్య, భాగ్యమ్మ దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారుడు ఈదా కొండయ్య ఎస్ బి ఐ విశ్రాంత మేనేజర్ రమాసహిత సత్యనారాయణ స్వామి వారి, గంగానమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం నిమిత్తం 11,111 రూపాయలు విరాళంగా బుధవారం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు వల్లభనేని వెంకటరావు, వల్లభనేని వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

పేర్ని వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అబద్ధాలు, అవినీతి ఆరోపణలతో ప్రజల్లో కలహాలు సృష్టించాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునేది లేదని మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ నాయకులు వై సి పి నేత పేర్ని నానిని హెచ్చరించారు. బుధవారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ పేర్ని నాని, పేర్ని కిట్టూ వ్యాఖ్యల్ని తప్పుబట్టారు. తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప పేర్ని నానికి, పేర్ని కిట్టుకి మరేదీ చేతకాదన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ పంచపర్వాల కాశి విశ్వనాథం, పార్టీ మండల అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, కుంచె దుర్గాప్రసాద్, మాజీ కౌన్సిలర్ సయ్యద్ ఖాజా,క్లస్టర్ ఇంఛార్జి తలారి సోమశేఖర్, పోలాటి తిప్ప సర్పంచ్ మోకా రాజు,పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని కొత్త మాజీ హైవే రోడ్డు ప్రక్కన బస్టాప్ లో ఉంటూ భిక్షాటన చేస్తూ జీవిస్తున్న వ్యక్తి మరణించి ఉండటంతో స్థానికులు గమనించి గ్రామపంచాయతీ సర్పంచ్ కె. లక్ష్మీ నాంచారమ్మకు తెలిపారు. వెంటనే స్పందించిన ఆమె ఉయ్యూరు రామ్మోహన్ రావు ఆర్థిక సాయంతో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు.

సాగునీరందించాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : సాగునీరు విడుదల చేసి ఎండిపోతున్న వరినారును కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శొంఠి నాగరాజు బంటిమిల్లి తహసీల్దార్‌కు కాగిత పూర్ణచంద్రరావుకు వినతి పత్రం బుధవారం అందించారు. బంటుమిల్లి, కత్తివెన్ను మండలం రైతులు సాగునీటి పైనే ఆధారపడి పంటలు పండిస్తారని, సాగు నీటి కోసం రైతులు ఇబ్బందులు పడుతుంటే కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- గన్నవరం : ఎంఈఎఫ్ గన్నవరం మండలం నూతన కమిటీ ఎన్నికయింది. అధ్యక్షులుగా పసుమర్తి పవన్ బాబు, ఉపాధ్యక్షులుగా మద్దాల సుందర్ రావు, ప్రధాన కార్య దర్శిగా ఎలీషా దేవ సహాయం, కార్యదర్శిగా కాట్రు రాజేష్, కోశాధికారిగా లాం కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. కష్ణాజిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు దేవరపల్లి విక్టర్ బాబు, జిల్లాల ఉభయ జిల్లాల కష్ణా జిల్లాల ప్రధాన కార్యదర్శి యువరాజు, కష్ణాజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కష్ణ, కష్ణాజిల్లా ఎంఈఎఫ్ ట్రెజరర్ రాచపూడి బాలస్వామి పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి-గన్నవరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవివి ప్రసాద్ పిలుపునిచ్చారు. గన్నవరం బుధవారం రాయనగర్ కళ్యాణ మండపంలో కృష్ణా జిల్లా సిపిఐ 26వ మహాసభలు సహాయకార్యదర్శి అడ్డాడ ప్రసాద్, దుర్గ భవాని అధ్యక్షతన జరిగాయి. ముఖ్యఅతిథిగా కెవివి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. గ్రామీణ పేదలప్రజల అభ్యున్నతికి ఐక్య పోరాటాలే మార్గం అన్నారు. 2014 ఎన్నికల సందర్భంగా ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వై నరసింహారావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేయడంలో గత ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వంకు తేడా లేదని విమర్శించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయమని చెబుతున్న చంద్రబాబు ఆచరణలో పని చేయకుంటే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, సురేంద్ర బెనర్జీ, మాలేంపాటి కాంచనరావు, జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరావు, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాదు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.


పవర్ లిఫ్టింగ్‌లో తిరుపతమ్మ ప్రతిభ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కర్ణాటక రాష్ట్రం దావనగిరిలో గత నెల 23వ తేదీ నుంచి జరిగిన జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జగ్గయ్యపేట చెరువు బజారు నకు చెందిన ఎం.తిరుపతమ్మ జూనియర్ బాలికలు విభాగంలో ఓవరాల్ పసిడి పథకాన్ని కైవసం చేసుకుంది. 63 కేజీల కేటగిరిలో తలపడి స్క్వాడ్ లో 202.5 కేజీలు, బెంచ్ ప్రెస్ లో 105 కేజీలు, డెడ్ లిఫ్టులో 185 కేజీలతో మొత్తం 492.5 కేజీల బరువు ఎత్తి ఓవరాల్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిరుపతమ్మకు మెడల్స్, సర్టిఫికెట్ అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, మల్లెల కొండయ్య, గాలం శ్రీను, గుమ్మ వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సాఫ్ట్ టెన్నిస్‌లో అనూషకు కాంస్య పతకం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పోలాండ్‌లోని గ్రోడ్జిస్క్ మజోవిక్కిలో ఈ నెల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగిన 18వ పోలాండ్ కప్ అంతర్జాతీయ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్‌లో విజయవాడకు చెందిన ఎన్.అనూష కాంస్య పతకం కైవసం చేసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. మహిళల డబల్స్ విభాగంలో ఉత్తరప్రదేశ్ కు చెందిన తనుశ్రీ, అనూషల జోడి కాంస్య పతకం కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్, అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బిల్లా నీరజ, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు అభినందనలు తెలిపారు.



గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి-తిరువూరు: గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు యువకులను అరెస్ట్ చేసి వారి నుండి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు..తిరువూరు ఎస్‌ఎస్సి కాలనీ వద్ద అక్ర మంగా గంజాయి విక్రయానికి సిద్ధంగా ఉంచార ని వచ్చిన సమాచారం మేరకు బుధవారం సిబ్బందితో వెళ్లి దాడిచేసినట్లు ఎస్ఐ తెలిపారు. తిరువూరుకు చెందిన కోట ఆకాష్, నాగవరపు కల్యాణ్, చావల రాజు, అక్కపాలెం గ్రామానికి చెందిన కంచపోగు వెంకటేశ్వరరావు, ఏ.కొండూ రు మండలం, పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన నాగుల వైష్ణవ్ కుమార్ లను సీఐ గిరిబాబు, తహశీల్దార్ ఉదయ్ కుమార్ సమక్షంలో అరెస్ట్ చేసి తిరువూరు కోర్టు లో హాజరు పరిచినట్లు ఎస్ఐ చెప్పారు. మత్తుపదార్థాల అక్రమ రవాణా పై నిఘా పెట్టామని చెప్పారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠినమైన చర్యలను ప్రభుత్వం తీసుకుందని చెప్పారు.



బంగారం చోరీ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలం, లక్ష్మీపురం గ్రామంలో సుమారు రూ. ఐదు లక్షల విలువైన బంగారం చోరికి గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మిద్దె రంగారావు కుటుంబ సభ్యులతో కలిసి రాత్రి 10 గంటల సమయంలో నిద్ర పోతున్నారు. తెల్లవారు జామున 4 గంటలకు నిద్రలేచే సరికి తలుపు తీసి ఉన్నాయి. బీరువా తెరిచి ఉంది. దానిలోని 50 గ్రాముల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. రంగారావు ఇచ్చి న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్య నారాయణ తెలిపారు.

జాతీయస్థాయి పోటీలే లక్ష్యంగా ముందుకు సాగాలి

పాపులర్ షూ మార్ట్ ఎమ్‌డి చుక్కపల్లి అరుణ్‌కుమార్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలో లక్ష్యంగా ముందుకు సాగాలని పాపులర్ షూ మార్ట్ ఎమ్‌డి చుక్కపల్లి అరుణ్ కుమార్ తెలిపారు. ఈనెల 12 13 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారులు పథకాలు సాధించాలని చెప్పారు. ఉమ్మడి కృష్ణాజిల్లా బాక్సింగ్ ఆధ్వర్యంలో మున్సిపల్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన సబ్ జూనియర్ బాక్సింగ్ సెలక్షన్స్ కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున ఎంపికైన క్రీడాకారులను అభినందించి వారికి స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు. ఈ సెలక్షన్స్ ఉమ్మడి కృష్ణా జిల్లాల బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమ్మడి వీర రాఘవులు, కార్యదర్శి కే.వి చైతన్యకుమార్, కోశాధికారి బి బాలాజీ, కార్య నిర్వాహక కార్యదర్శి బి. రాజా రమేష్, అసోసియేషన్ బాక్సింగ్ కోచ్‌లు హేమంత్‌రెడ్డి సాయి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. **బాలుర జట్టు :** జ్యోతి శివ స్మరణ్ (నారాయణ స్కూల్), జాన్ (రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్), సందీప్ సాగర్ (విజయ్ బ్రిలియంట్ హై స్కూల్), సూర్య ప్రణవ్ (శ్రీ చైతన్య స్కూల్), కార్తీక్ (ఉషోదయ హై స్కూల్), చైతన్య (ఎన్ ఎస్ ఎం హై స్కూల్), జీవన్ కుమార్(మౌంట్ కర్మెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, పాయకపురం). **బాలికల జట్టు :** కె.కార్తిక (బిషప్ హాజరయ్య హై స్కూల్), హేమ శ్రీ (ఎమ్ ఎస్ ఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్).



నవోదయ పాఠశాల నిర్మాణానికి స్థలం పరిశీలన



ప్రజాశక్తి-తిరువూరు: కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జవహర్ నవోదయ విద్యాలయం నిర్మాణానికి అవసరమయ్యే స్థలన్ని తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని పి.టి.కొత్తూరులో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్ట ర్ ఇలక్కియ ఆర్డీఓ మాధురి గారితో కలిసి బుధ వారం పరిశీలించారు. పోస్ట్ బేసిక్ హైస్కూల్ కు చెందిన స్థలాన్ని 12 ఎకరాల ఖాళీ స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్‌కు రెవెన్యూ అధికారులు రికార్డులను చూపించి భూమి యొక్క స్వభావాన్ని వివరించారు. అతి త్వరలో ఈ స్థలంలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేస్తామని తిరువూరు పరిసర ప్రాంతంలోని ఎంతో మంది విద్యార్థులకు మేలు జరుగుతుం దని జాయింట్ కలెక్టర్ తెలిపారు. దీనితో పాటు ఈ ప్రాంతంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం, అసిస్టెంట్ కమిషన్ ఆఫ్ పోలీస్, డివిజనల్ పంచాయతీ విస్తరణ అధికారి కార్యాలయం నిర్మాణాలకు కావలసిన స్థలాన్ని కూడా పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, తహశీల్దార్ ఉదయ్ భాస్కర్, టౌన్ ప్లానింగ్ అధికారి నాగమల్లేశ్వర రావు వీఆర్వోలు, సర్వేయర్ పాల్గొన్నారు.

సహకార బ్యాంకు సిబ్బంది ధర్నా

ప్రజాశక్తి-మైలవరం: సహకార సంఘాలలో పనిచేస్తున్న సీఈవోలు, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక సహకార కేంద్ర బ్యాంకు మైలవరం బ్రాంచ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ సహకార సంఘాలలో 2019 తరువాత పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని సహకార కేంద్ర సంఘాల సీఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.



రెండో రోజుకు శాకాంబరీ ఉత్సవాలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: దుర్గమ్మ సన్నిధిలో ఎంతో వైభవంగా శాకాంబరి ఉత్సవాలు రెండో రోజు బుధవారం కొనసాగాయి. అమ్మవారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శాకాంబరి ఉత్సవాలు గురువారం ఉదయం 9:30 గంటలకు మహా పూర్ణాహుతితో ఉత్సవాలు ముగియనున్నాయి. శాకంబరి ఉత్సావాల రెండో రోజు వివిధ కూరగాయలతో సుందరంగా అలంకరణ చేశారు. శాకంబరీదేవిగా దర్శనమిస్తున్న దుర్గమ్మ వారిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి యాత్రికులు తరలి వచ్చారు.బుధవారం వరకు ఆలయ అలంకరణ,కదంభం ప్రసాదం తయారీ నిమిత్తం సుమారు 50టన్నుల పైన కూరగాయల వినియోగం చేశారు. ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి దాతలు కూరగాయల పంపిణి చేస్తున్నారు . ప్రధానఆలయం లో శ్రీ కనకదుర్గ అమ్మవారు, మహా మండపం లో ఉత్సవ మూర్తి, ఉపాలయాలల్లో దేవతామూర్తులంతా హరిత వర్ణంతో విరాజిల్లుతున్నారు. యాత్రికుల రద్దీ దష్ట్యా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రత్యేక, అంతరాలయ దర్శనం రద్దు చేశారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక రామాలయం వద్ద బీద ఆర్యవైశ్య సంఘం సభ్యులకు బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో గత కొన్ని నెలలుగా పేద ఆర్యవైశ్యులను ఆదుకుంటున్నామని సంఘం అధ్యక్షులు బయ్యన శ్రీనివాస్ రావు, కార్యదర్శి కాజా మహేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కల్లూరి కన్నయ్య, చలవాది మధుసూదన్ రావు, చామర్తి కష్ణమూర్తి, మిరియాల జగన్, ధారా నాగరాజు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నదానం

విజయవాడ: గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ గురు విశ్వస్ఫూర్తి సౌజన్యంతో విజయవాడ కోర్టుల వద్ద ఉన్న కెఎల్ రావు భవన్‌లో గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం తొమ్మిది గంటల నుంచి మెడిటేషన్, యోగ, వివిధ రంగాలకు చెందిన జ్ఞాన బోధకులను వారి సేవలను అభినందిస్తూ సన్మానం, గౌరవ పురస్కారాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



రైతుబజార్‌లో జెసి తనిఖీలు

ప్రజాశక్తి-మైలవరం: మైలవరంలోని రైతు బజార్ను బుధవారం జాయింట్ కలెక్టర్ ఇలాకియా ఆకస్మిక తనిఖీలు చేశారు. షాపుల వద్ద ఉన్న కూరగాయలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతుల వద్ద నుండి కూరగాయలను సేకరించి అతి తక్కువ ధరలకే వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను అందిస్తున్నామన్నారు. మైలవరం రైతు బజార్లో కొన్ని షాపులు ఖాళీగా ఉన్నాయని అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రూరల్ ప్రాంతాల్లో షాపులకు అద్దెలు తక్కువగా ఉన్నాయని ఎవరైనా షాపులు కావాలంటే అర్హులైన వారికి కేటాయిస్తామన్నారు. ఒకరి దగ్గర ఎక్కువ మరొక దగ్గర తక్కువ అలాంటిది ఏమీ లేదని రైతు బజార్లో షాప్ పెట్టుకునే వాళ్ళు ఉంటే కచ్చితంగా అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి చిట్టిబాబు, అధికారులు పాల్గొన్నారు.

కృష్ణయ్య స్ఫూర్తితో ఉద్యమాలు

సంతాప సభలో బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: సిపిఎం నాయకులు ఎరుబోయిన కృష్ణయ్య సంతాప సభ పప్పుల మిల్ సెంటర్‌లోని ఆయన నివాసం వద్ద బుధవారం జరిగింది. ముందుగా కృష్ణయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, నాయకులు యు వి రామరాజు, నగరంలోని వెస్ట్, సెంట్రల్ సిటీల సిపిఎం కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణారావు తదితర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభకు మధురానగర్ సిపిఎం డివిజన్ కార్యదర్శి బి శివప్రసాద్ (చిన్న) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ కృష్ణయ్య నిర్వహించిన పోరాటాల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యలపై ఆందోళన పోరాటాలలో డివిజన్ పార్టీ నాయకత్వం ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారులు కవి, అప్పన్న, ఆశ తదితరులు అభ్యుదయ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, 29వ డివిజన్ ఆర్గనైజర్ పి.కృష్ణమూర్తి, సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కే దుర్గారావు, సుధాకర్, డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ అధ్యక్షుడు యు.శివలింగేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎం.బాబూరావు, కొండ, మురళీ, సుబ్బరాజు, శశిరేఖ, మురహరిరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు